## డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎ స్‌డబ్ల్యూ కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియాలాజికల్ ఫిజిక్స్ పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియాలాజికల్ ఫిజిక్స్ పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా వాటిని వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. ఈ పరీక్షలను తిరిగి వచ్చే నెల రెండో తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇతర వివరాలు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## బ్యాటరీలు చోరీ

**పోచారం, మే13:** సెల్‌టవర్ నుంచి బ్యాటరీలు చోరీ అయిన ఘటన పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శివకృష్ణ కథనం ప్రకారం కొర్రెములలోని ఎయిర్‌టెల్ టవర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 7న 24 ఎక్సైడ్ బ్యాటరీలు చోరీ చేశారని సెక్యూరిటీ సూపర్‌వైజర్ డి.అజయ్ కుమార్ పోచారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వీటి రూ.విలువ లక్ష ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎం.చంద్రమోహన్
- ఈ నెల 20న నిర్వహించే సమ్మెకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపు



చైతన్యపురిలో సీఐటీయూ అధ్వర్యంలో జరిగిన మున్సిపల్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న చంద్ర మోహన్

ఎల్బీనగర్, మే 13: కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదకొండు ఏళ్లగా కార్మిక, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నదని సీఐటీయూ నాయకులు విమర్శించారు. సరూర్ నగర్ సర్కిల్ చైతన్యపురి డివిజన్లోని కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వర స్మారక కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కార్మికులు సమావేశం జరిగింది. సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎం. చంద్రమోహన్, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదకొండు ఏళ్లగా కార్మిక, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందన్నారు. జాతీయ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, డీజిల్, పెట్రోల్ , వంట గ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై పెను భారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మిక, ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపి, పౌరులు ప్రాథమిక హక్కులకు సైతం కేంద్రమే పాత్రరేస్తున్నదన్నారు. ఉపాధి, నిరుద్యోగ, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను మరింత తీవ్రరూపం దాల్చయన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్టర్స్ కార్మికులకు వేతనాలు పర్మినెంట్ చేసి రూ. 26 వేలు చెల్లించాలని, జీహెచ్ఎంసీ కార్మికులకు అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ల ఔట్సోర్సింగ్ సిబ్బందిని హైకోర్టు ప్రకారంగా పర్మినెంట్ చేయాలన్నారు. అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని, మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులకు అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ సీఐటీయూ నాయకులు కృష్ణయ్య, సరూర్‌నగర్ సర్కిల్ సీఐటీయూ నాయకులు రాములు మల్లేష్, మున్సిపల్ కార్మికులు పద్మ నవనీత, గీత, అరుణ, సరస్వతి, సంతోష, యాదమ్మ పాల్గొన్నారు.

## వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు షురూ..



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

చిక్కడపల్లి, మే 13: నగరంలో ప్రసిద్ధిగాంచిన చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి ఆయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. స్వామివారికి ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, బిందెతీర్థం, బాల భోగం, పతాధివాసం, హవనం, ధ్వజారోహణం, మహానివేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం స్వామివారి శేష వాహన సేవ చిక్కడపల్లి శ్రీనివాసపురం తిరు వీధుల గుండా మంగళ వాయిద్యాలతో అత్యంత వైభవంగా ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక వంశీయుడు, జి.శ్రీనాథ్‌గౌడ్, కార్యనిర్వాణాధికారి ఎస్.అన్నపూర్ణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఈ నెల 20వరకు జరుగుతాయని తెలిపారు. పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు.

## సివిల్ రైట్ డే నిర్వహించాలని వినతి



ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం ఇస్తున్న ఆలిండియా సిరిగిరి శ్యామ్

చిక్కడపల్లి, మే 13: రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మంగళవారం ఆలిండియా హ్యూమన్ రైట్స్ గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ సిరిగిరి శ్యామ్ కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రతినెల సివిల్ రైట్ డే నిర్వహించాలని వినతిపత్రాన్ని ఇచ్చారు. ఎవరైనా పౌర హక్కులకు భంగం కలిగించినా, కుల వివక్షత చూపించినా తక్షణమైన రక్షణ కోసం ఫిర్యాదు చేసే చట్టాలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చట్ట ప్రకారం సమాన అవకాశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించే విధంగా హైదరాబాద్‌లోని అన్ని మండల కేంద్రాల్లో ప్రతినెల సివిల్ రైట్ డే నిర్వహించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాకం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మంటే నీలాకాశం..

**సికింద్రాబాద్‌లోని బెల్సన్ తాజ్ హోటల్‌లో మంగళవారం ఎం. ముకుంద మాల క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్, వాసవి తెలుగు వాసవి కిన్నెర వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన మాతృదినోత్సవ ఆత్మీయ సమ్మేళనంలో ట్రాన్స్ జెండర్ల తల్లులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ పిల్లలకు ఆ మాతృమూర్తులు ధైర్యం చెప్పారు. సమాజం తమ పట్ల కొంత వివక్ష చూపినా, జన్మనిచ్చిన తల్లి మాత్రం నిస్వార్థంగా తమకు ప్రేమను, ఆప్యాయతను పంచిపెట్టిన తల్లులను వారు సన్మానించారు. వారి ఆశీస్సులు అందుకున్నారు.**



## వీరజవాన్ మురళీనాయక్‌కు ఘననివాళి



నివాళులర్పిస్తున్న గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, తదితరులు


చిక్కడపల్లి, మే 13: చిక్కడపల్లిలోని నగర గ్రంథాలయంలో పోటీ పరీక్షల అభ్యర్థులు మంగళవారం సాయంత్రం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ మురళీనాయక్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. నగర గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పద్మజ మురళి చిత్రపటానికి పూలమాలని వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలకోటినాయక్, మిద్దె సురేష్, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ నేతలకు సత్కారం



అఖిల భారతం యాదవ మహాసభ జాతీయ చీఫ్ ప్యాట్రన్ బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్‌యాదవ్ ఎన్నికైన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడ్ల హరి బాబుయాదవ్ వారిని ఘనంగా సత్కరించారు. **– ముషీరాబాద్, మే 13**

## పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు



ఎంపీ అనిల్‌కుమార్‌ను కలిసిన వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి తదితరులు

చిక్కడపల్లి, మే 13: బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్కు అభివృద్ధి కోసం తన ఎంపీ నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. మంగళవారం వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పీవీ నిరంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎస్.మురళీకృష్ణ, పైడిరాజు ఎంపీని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్కు అభివృద్ధిలో భాగంగా షెటిల్ కోర్టు పునరుద్ధరణ, చిన్న పిల్లల ఆట పరికరాల కోసం నిధులను కేటాయించినట్లు తెలిపారు. పార్కు అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోవడంతో ఎంపీ వెంటనే స్పందించారని తెలిపారు.

## వేర్వేరు ఘటనల్లో నలుగురు అదృశ్యం

బొల్లారం, మే 13: ఇంటి నుంచి బయటకు వెళ్లి ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం న్యూబోయిన్పల్లి చిన్నతోకట్ట ప్రాంతంలో నివసిస్తున్న సబితా షరీఫ్ దంపతులు. ఈ నెల 10న షరీఫ్ ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. తిరిగి రాకపోవడంతో భార్య సబిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### మతిస్థిమితం లేని ఓ మహిళ..

మతిస్థిమితం లేని ఓ మహిళ అదృశ్యమైన సంఘటన బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఏటిగడ్డ మన్యం ఓల్డ్ బోయిన్పల్లిలోని ఓ అపార్ట్మెంట్లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. మతిస్థిమితం లేని తన సోదరి ఏటిగడ్డ కృష్ణమ్మ (40) వీరి వద్దే ఉంటుంది. ఈ నెల 11న ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమై ఇంతవరకు తిరిగి రాలేదు. బంధువుల స్నేహితులను విచారించిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోదరుడు మన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### భర్త మందలించడంతో

పోచారం: భర్త మందలించడంతో భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఘటన పోచా రం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చౌదరిగూడ గ్రామంలో మంగళవారం జరిగింది.ఎస్ఐ ఏ.కృష్ణయ్య కథనం ప్రకారం సురేష్,భార్య సుమ (32)తో కలిసి చౌదరిగూడ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. సుమ తరుచూ ఫోన్ మాట్లాడుతున్నట్లు తెలియడంతోమందలించాడు. దీంతో ఆమె ఇద్దరి పిల్లలను వదిలేసి ఈ నెల 3న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం సురేష్ అంతటా వెతికినా ఆచూకీ తెలికపోవడంతో మంగళవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఇంజినీరింగ్ విద్యార్థి

మేడ్చల్: ఇంజినీరింగ్ విద్యార్థి అదృశ్యమైన ఘటన మేడ్చల్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సులకథనం ప్రకారం.. మెదక్ జిల్లా నార్సింగికి చెందిన తోట కిరణ్‌కు మార్ గుండ్లపోచంపల్లి మున్సిపా లిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఐటీ కళాశాలలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. కండ్లకోయలోనే ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ నెల 11న ఇంటికి వెళ్తున్నానని బయల్దేరాడు. కానీ ఇంటికి చేరలేదు. కుటుంబ సభ్యులు బంధువులు వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# ఇండ్లు కేటాయించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి



హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వినతి పత్రాన్ని చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు, బాధితులు

బన్సీలాల్‌పేట్, మే 13: తమకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని కోరుతూ 13 కుటుంబాలు హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని ముస్లిం వక్ఫ్ బోర్డుకు చెందిన శ్మశానవాటికలో అరవై ఏండ్లుగా ఉంటున్న 13 కుటుంబాలు తమకు డబుల్ బెడ్రూంలు నిర్మించి ఇవ్వాలని కోరుతూ తమ ఇండ్లను ఖాళీ చేశారు. దాని పక్కనే జీవైఆర్ డబుల్ బెడ్రూం కాలనీ నిర్మాణం జరిగింది. అయితే అందులో తమకు ఇండ్లను కేటాయించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిశారు. ఇందుకు స్పందించిన ఆయన వారికి న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ మేరకు బాధితులు మంగళవారం లక్డీకాపూల్‌లోని కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి ఎమ్మెల్యే తలసాని ఇచ్చిన లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఇండ్లు నిర్మించిస్తుందని నమ్మకంతో ఎనిమిది ఏండ్ల క్రితం తమ 13 ఇండ్లను ఖాళీ చేయగా, రెవెన్యూ అధికారులు సోషియో ఎకానమీ సర్వే పూర్తిచేసి, తమ ఇండ్లను కూల్చివేశారని గుర్తు చేశారు. అయితే ఎనిమది ఏండ్లుగా తాము బయట కిరాయి ఇండ్లలో ఉంటున్నామని వారు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటి వరకూ తమ 13 కుటుంబాలకు ఎక్కడా ఇండ్లను కేటాయించలేదని వారు కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ నిర్వహించి తమకు న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మీపతి, డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ జావిద్, షేక్ అయూబ్, షేక్ అన్వర్, హుస్సేన్, సిరాజ్, బాధితులు ఉన్నారు.

## మద్యంమత్తులో కత్తితో దాడి

మేడ్చల్, మే 13: మద్యం మత్తులో తన కుంటుంబ సభ్యులపై కత్తితో దాడి చేసి, తాను ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సోమవారం రాత్రి మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నూతన్‌కల్‌లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన శైలెందర్ అంబాదే (47) తన కుటుంబంతో కలిసి మేడ్చల్ మండలం నూతనకల్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. మద్యంకు అలవాటు పడ్డ అంబాదే సోమవారంరాత్రి మద్యం తాగి ఇంట్లో గొడవ పడ్డాడు. ఆ మత్తులో వంటిట్లో ఉన్న కత్తితో కుమార్తె హన్సాన్, అత్త రూమాచ సహార్‌పై దాడి చేయడంతో చేతులకు గాయాలు అయ్యాయి. ఆ తర్వాత అదే కత్తితో మెడ కోసుకొని పై నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించాడు. కాగా ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

# విద్య ద్వారానే సమాజ పురోగతి



ఉచితంగా ట్యూషన్‌ను హాజరయ్యే విద్యార్థులతో నిర్వాహకులు

బన్సీలాల్‌పేట్, మే 13: భోలక్‌పూర్‌లోని మైత్రీ ఫౌండేషన్, లుంబినీ నాలెడ్జ్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ నాయకుడు ఏసూరి మహేష్, ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్‌బాబు, నగర ఉపాధ్యక్షుడు కె.మహేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జి.రాజశేఖర్, గడ్డం కృష్ణ, ఎంజేఎస్ నగర అధ్యక్షుడు ప్రకాశ్, జర్నలిస్ట్ మహేందర్ హాజరయ్యారు. విద్య ద్వారానే సమాజ వికాసమని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మైత్రి ఫౌండేషన్ పేద విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని వారు అభినందించారు. అనంతరం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముత్యాల రాజేష్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జీహెచ్‌ఎంసీలో స్వీపర్‌గా పని చేస్తున్న స్రవంతి భోలక్‌పూర్ బస్తీలోని ఇద్దరు విద్యార్థులతో ఉచితంగా ట్యూషన్ చెప్పడం మొదలుపెట్టి, నేడు 50 మందికి ఉచితంగా ట్యూషన్ చెబుతుందని తెలిపారు. ఆరుగురు పదో తరగతి విద్యార్థులకు ట్యూషన్ కోసం తమ ఫౌండేషన్ ద్వారా చేయూతనందించామని, వారందరూ మంచి మార్కులతో పాస్ అయ్యారన్నారు. టీచర్లను, ఫౌండేషన్‌కు సహకరిస్తున్న వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సలహాదారుడు బుధేవ్ గైక్వాడ్, చైర్మన్ ఐ.సుధారాణి, వైస్ చైర్మన్ జి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వి.పవన్‌కుమార్, మేనేజింగ్ ట్రస్టీ ఎం.రాజేష్, సంయుక్త కార్యదర్శి బి.నరసింగరావు. కోశాధికారి కె.సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


**PUBLIC CAUTION NOTICE**

The general public is hereby informed on behalf of my client namely **Smt. Kamala Bai W/o. Late M. Laxman Singh** who has filed a suit for declaration and recovery of possession & permanent injunction against one **P.R. Narsing Singh S/o. Late KJ Rajju Singh vide in O.S.No. 01 of 2020 which is pending on the file of the Hon'ble 19th Senior Civil Judge, City Civil Court At Secunderabad.,** in respect of all that part and parcel of the House bearing No,. 206/A consisting of ground and first floor admeasuring 120 Sq. yards (G+1) in Sy. No. 121 situated at Lal Bazar, Secunderabad and is bounded by North: Neighbors House, South: 260 Veeraiah Cloth Shop, East: Galli Road, West: Main Road Lal Bazar., who is having perfect right and title over the said property by virtue of title got acquired through her father in Law Late ML Sardar Singh.

My client further states that one P.R. Narsing Singh who is the tenant of the said property and running sweet shop who used to pay the monthly rents of Rs.10,000/- to the husband of my client during his life time and after the death of my client husband, the said P.R. Narsing Singh has paid rents to my client till September, 2019 and when my client requested the said person to vacate and handover the physical possession to establish a bangle store in the said premises, then the said PR Narsing Singh failed to vacate and handover the said property to my client with an evil intension to grab the said property.

My client further states that by taking advantage of my client innocence and illiterate, the said PR Narsing Singh in collusion some third parties who are nowhere concerned with the above said property are trying to create fraudulent documents to sell or transfer in collusion with others by suppressing true facts to dupe the public, in respect of the above said property for his wrongful gain to create a multiplicity of litigations, who have no right or rights to do the same, pending the above title suit. My client also lodged several complaints before the concerned authorities to warned not to deal or enter into any kind of sale or permissions or transact in respect of the above said property.

In view of the above facts and circumstances I am hereby informed on behalf of my client to the general public and concerned authorities at large are warned not to deal or enter into any kind of act, registrations, agreement or agreements or permissions or transact with anybody in respect of the above said properties, as such no person or persons are having any kind of right or rights over the above said property, in case if any person or persons enter into any kind off deal or contract, transact with anybody to purchase the said property, they will be doing it at their own risk and peril and they will be sole held liable and responsible for all the costs and consequences arising there from.

**M/s. S.BHASKER REDDY, Advocate**
D.No. 3-5-1089/1H, Opp: Metro Pillar No. 1155,
Narayanaguda, Hyd-29, **Cell No. 9848060997.**
Date: 14.05.2025, Place: Secunderabad.